

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## నల్లగొండ

### సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

ఆదివారం | 19 | జనవరి | 2025 • పేజీలు : 9


## 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలి

**శఖటాలు, స్టాల్స్ ఏర్పాటు**

**ఉత్తమ ఉద్యోగులకు అవార్డులు**

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



*సూర్యా పేట జిల్లా ప్రతినిధి జనవరి 18 (ప్రజాజ్యోతి):*

76వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్

మిగతా 2 లో...

**రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందిస్తాం**

**పథకాల జాబితాలో పేర్లు లేనివారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు**

**ఈనెల 21 నుండి జరిగే గ్రామసభలలో దరఖాస్తు చేసుకోవచ్చు**

**రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఆత్మీయ భరోసా నిరంతర కార్యక్రమాలు**

**రాష్ట్ర మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు**



## అర్హులైన ప్రతి ఒక్కరికీ...

# సంక్షేమ పథకాలు

2 లో..



## రైతు ధర్నాను విజయవంతం చేయండి

**21న నల్లగొండ క్లాక్ టవర్ సెంటర్లో మహాధర్నా**

**రుణమాఫీ, రైతు భరోసా, రైతు భీమా రాని వాల్లంతా రావాలి**

**రైతుల బాధలు కేటీఆర్ రేవంత్ సర్కార్ కు చూపిస్తాడు**

**ఈ ధర్నాకు కేటీఆర్ తో పాటు జగదీష్ రెడ్డి హాజరు**

**విలేకరుల సమావేశంలో ఉమ్మడి నల్గొండ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు**

*నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:*

రైతులను నిర్లక్ష్యం చేస్తున్న రేవంత్ సర్కార్ కు రైతుల భాదలేందో చూపించటానికి ఈ నెల 21న బీఆర్ఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ నల్లగొండకు వస్తున్నందున ఆ రోజు సర్కార్ సాయం అందని రైతులంతా పార్టీలకతీతంగా హాజరు కావాలని బీఆర్ఎస్ నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల అధ్యక్షులు రమావత్ రవింద్ర కుమార్, బడుగుల లింగయ్య యాదవ్, కంచర్ల రామక్రిష్ణారెడ్డి పిలుపునిచ్చారు. ఈ నెల 21న నల్లగొండలో ఉమ్మడి జిల్లాకు చెందిన రైతులచే క్లాకటవర్ సెంటర్లో రైతు మహాదర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వారు శనివారం జిల్లా

మిగతా 2 లో...

## యువత క్రీడాకారులుగా ఎదగాలి

**గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలి**

**యువత ఆరోగ్యం దేహదారుఢ్యం పై దృష్టి సారించాలి**

**క్రికెట్ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతుల ప్రధానం**

**మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**




*సంస్థాన్ నారాయణపురం, జనవరి 18, (ప్రజాజ్యోతి):*

యువకులు చదువుతోపాటు క్రీడాకారులుగా ఎదగాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి, ముదంగుల నరసింహ, ఉప్పల నాగరాజులు క్రికెట్ పోటీలను నిర్వహించారు. ఈ సీజన్ 4 క్రికెట్ ప్రీమియర్ లీగ్ పోటీలలో గెలుపొందిన వారికి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించి ప్రోత్సహించడం పట్ల నిర్వాహకులను అభినందించారు. యువకులు ప్రతి రోజు

మిగతా 2 లో...

## బియ్యాన్ని పరిశీలించిన ఫిలిపిన్స్ సివిల్ సప్లై అధికారులు

**తెలంగాణ నుండి ఫిలిప్పీన్స్ దేశానికి ఎగుమతి కోసం పరిశీలన**

**హాలియా వద్ద వజ్ర తేజ రైస్ ఇండస్ట్రీస్ రైస్ మిల్లులో టెస్టింగ్ మిల్లింగ్ పరిశీలన**



*హాలియా, జనవరి 18 (ప్రజా జ్యోతి)*

తెలంగాణ రాష్ట్రం నుండి ఫిలిప్పీన్స్ దేశానికి ఏటా లక్ష టన్నుల బియ్యం ఎగుమతిలో భాగంగా ఫిలిప్పీన్స్ దేశానికి చెందిన సివిల్ సప్లై అధికారులు శనివారం సాయంత్రం హాలియా వద్ద ఉన్న వజ్రతేజ రైస్ ఇండస్ట్రీస్ లో రైస్ టెస్ట్ మిల్లింగ్ పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆ దేశానికి చెందిన సివిల్ సప్లై అధికారులు రాష్ట్ర మార్కెటింగ్ జనరల్ మేనేజర్ భాస్కరరావు ఈ ప్రోక్యూర్ మెంట్

మిగతా 2 లో...

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:** అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందిస్తామని, ఇదొక నిరంతర ప్రక్రియ అని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సమాచార పౌర సంబంధాల, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ, జౌళి, మార్కెటింగ్, సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరావులు తెలిపారు. శనివారం హైదరాబాద్ నుండి రైతు భరోసా, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాలపై రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, సీఎస్ శాంతి కుమారిలతో కలిసి జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అందే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. అర్హులైన చిట్ట చివరి వ్యక్తికి పథకాలు అందచేయు కార్యక్రమం కొనసాగుతూనే వుంటుందని, ఇప్పుడు కొత్త రేషన్ కార్డుల జాభితా లో పేర్లు రాని వారు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. కుల, సామాజిక, ఆర్థిక సర్వే, పాత రేషన్ కార్డుల ఆధారంగా పేర్లు నమోదు చేయడం జరిగిందని పేర్కొన్నారు. వీటిల్లో ఎవరైనా పేర్లు రానివారుంటే ఈ నెల 21వ తేది నుండి జరిగే గ్రామ సభలలో దరఖాస్తు చేసుకోవాలని మంత్రులు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి అర్హుడికి పథకాలు అందజేస్తామని, ఇప్పుడు రాలేదని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వారు స్పష్టం చేశారు. రాష్ట్రంలో అర్హులైన అందరికి రేషన్ కార్డులు అందజేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మొద్దని మంత్రులు వివరించారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

## 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

తేజాస్ నంద్ లాల్ పవార్ అన్నారు.శనివారం ఐడిఓసి ప్రదాన సమావేశ మందిరం నందు జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ 76వ గణతంత్ర వేడుకలను స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్ నందు నిర్వహించుటకు అధికారులు ముందు ప్రణాళికలు రూపొందించుకొని సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లు చేయాలని,ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాల పై స్టాల్స్,శకటాలు ఏర్పాటు చేయాలని,విద్యార్థులతో సంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని,అధికారులకు,సిబ్బందికి ఉత్తమ ప్రశంసా పత్రాలు ఇచ్చుటకు గాను సంబంధిత శాఖాధిపతులు తమ సిబ్బంది పేర్లను 21తేది కల్లా పంపించాలని,రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయుచున్న 6 గ్యారంటీ పథకాల ప్రచారంపై శకటాలు,స్టాల్స్ ఏర్పాటు చేయాలని,సంసృతిక కార్యక్రమాలు నిర్వహించాలని,మున్సిపల్ శాఖ త్రాగునీరు,శానిటేషన్ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి జనార్ధన్ రేడ్డి,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడాకారులుగా ఎదగాలి

(మొదటి పేజీ తరువాయి...)

క్రీడలను ఆడటం అలవాటు చేసుకోవాలన్నారు. దీనితో క్రీడాకారులుగా ఎదగడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. అలాగే ఆరోగ్యం శరీరధారుఢ్యం బాగుంటాయని వివరించారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యమే మహాభాగ్యంగా జీవించాలన్నారు. అందుకు ప్రతినిత్యం ఏదో ఒక క్రీడలలో సాధన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ నిర్వాహకులు ఉప్పల లింగస్వామి, ముద్దంగుల నరసింహ, ఉప్పల నాగరాజు, రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, డిసిసిబి అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు జక్కలి ఐలయ్య యాదవ్, మాజీ ఎంపీపీ లు గుత్త ఉమా ప్రేమ్చందర్ రెడ్డి, వాంకుడోత్ బుజ్జి నాయక్, కాంగ్రెస్ నాయకులు మందుగుల బాలకృష్ణ, దోనూరు జయపాల్ రెడ్డి, కరెంటోత్ శ్రీను నాయక్, గుత్తా శేఖర్ రెడ్డి, మునగాల రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బియ్యాన్ని పరిశీలించిన ఫిలిపిన్స్ సివిల్ సప్లై అధికారులు..

(మొదటి పేజీ తరువాయి...)



క్వాలిటీ కంట్రోల్ అధికారి రాఘవేంద్ర రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గంపా నాగేందర్ తో కలిసి వజ్ర తేజరైస్ మిల్లులో బియ్యం ఎగుమతికి కావాల్సిన నాణ్యతా ప్రమాణాలను పరిశీలించారు. ఈ ప్రాంతంలో పండించిన 1010, 1064 ధాన్యం రకాలను మిల్లింగ్ చేసి ఫిలిప్పిన్స్ దేశానికి ఎగుమతి చేసేందుకు నాణ్యమైనవిగా అక్కడి అధికారులు గుర్తించినట్లు తెలిపారు.ఇట్టి రకాల బియ్యాన్ని ఏటా లక్ష టన్నులకు పైగా పిలిపిన్స్ దేశానికి ఎగుమతి చేసేందుకు తెలంగాణ ప్రభుత్వంతో ఆదేశం ఒప్పందం చేసుకున్నట్లుగా అధికారులు పేర్కొన్నారు. ఎగుమతికి ఉండాల్సిన పారామీటర్ ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసినట్లుగా అధికారులు పేర్కొన్నారు.రైస్ మిల్లర్లు ఎగుమతి చేయాల్సిన రైస్ లో భాగంగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మిల్లర్లకు చేసిన సూచనలో భాగంగా ఎగుమతి చేయాల్సిన బియ్యంలో రా రైస్ బియ్యం లో 25 శాతం నూకలు కలపాల్సి ఉండగా పిలిపిన్స్ దేశానికి ఎగుమతి చేసే బియ్యంలో కేవలం ఐదు శాతం మాత్రమే నూకలతో ఎగుమతి చేసే ఒప్పందం ఉంది. కాగా మిల్లర్లకు జరిగే నష్టపరిహారం తిరిగి చెల్లించాల్సిందిగా మిల్లర్లు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. నష్టపరహార విషయమై ఎటువంటి ఒప్పందం జరగలేదని రాష్ట్ర రైస్ మిల్లర్ అధ్యక్షులు గంపా నాగేందర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్రంలోని నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని హాలియా వద్ద ఉన్న వజ్రతేజ రైస్ ఇండస్ట్రీస్ నుండి బియ్యం ఎగుమతి చేయడం హర్షనీయమన్నారు.ఎగుమతి ప్రక్రియలో భాగంగా మొదటి దశలో 40,000 టన్నులు రెండో దశలో 60వేల టన్నులు కాకినాడ పోర్టు ద్వారా పిలిపిన్స్ దేశానికి పేర్కొన్నారు. ఈ సందర్భంగా పిలిపిన్స్ అధికారులను రాష్ట్ర సివిల్ సప్లై అధికారులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో క్వాలిటీ కంట్రోల్ అధికారులు సైదులు, మల్లారెడ్డి విజయ భూషణ్ నల్లగొండ డి ఎం హరీష్ రాష్ట్ర రైస్ మిల్లర్స్ ప్రధాన కార్యదర్శి వడ్డీ మోహన్ రెడ్డి జగిత్యాల జిల్లా అధ్యక్షుడు నవీన్ నల్గొండ జిల్లా గౌరవాధ్యక్షుడు యాదగిరి సెక్రటరీ పేలపూడి బాలకృష్ణ డైరెక్టర్లు చిట్టిపోలు వెంకటేశ్వర్లు యశ్వంత్ రంజిత్ హేమంత్ తదితరులు ఉన్నారు.

## రైతు ధర్నాను విజయవంతం చేయండి

(మొదటి పేజీ తరువాయి...)

కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తొలుతగా నల్లగొండ జిల్లా అధ్యక్షులు రవింద్రకుమార్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రేస్ సర్కార్ అదకారంలోకి వచ్చిన ఈ ఏడాది కాలంలో రైతు బందును తీసేసి రైతు భరోసా పేరుతో రూ.15వేలు ఇస్తామన్న ప్రభుత్వం మాట మార్చి ఇవ్వటం లేదని, ఎకరాకు ఆరు వేలు కాకుండా రూ.7500 చొప్పున పెండింగ్ లో ఉన్న మొత్తం ఎకరాకు రూ.17500 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సర్కార్ ను నిలదీసేందుకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 12 నియోజకవర్గాల నుండి బాధిత రైతులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. గత యాసంగి రైతు భరోసా ఎగ్గొట్టిన రేవంత్ సర్కార్ సన్నదాన్యంకు బోనస్ కూడా ఇవ్వ లేదని, 24 గంటల కరెంట్ రావటం లేదని, మార్కెట్లో యూరియా కొరత ఉందని అన్నారు. కేసీఆర్ పదేండ్లల్లో రైతును రాజు చేయటానికి రైతు బందు, రైతు భీమా, రుణమాఫీ, 24గంటల కరెంట్ ,దాన్యం కొనుగోల్లు లాంటివి చేపట్టి వారికి అండగా ఉంటే రేవంత్ సర్కార్ వచ్చిన ఏడాదిలోనే వ్యవసాయ రంగాన్ని నాశనం చేసి అన్నదాతను కుదేలు చేసినట్లు తెలిపారు.

### పేదల పక్షంగానే బీఆర్ఎస్ పోరాటం...

బీఆర్ఎస్ పార్టీకి ఆదికారం ప్రధానం కాదని పేదల పక్షంగానే పనిచేస్తుందని సూర్యాపేట బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. పదేండ్లు అదికారంలో ఉన్న కేసీఆర్ పేదల పక్షంగానే పలు అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేయటంతో పాటు రైతు సంక్షేమం కోసమే పని చేసినట్లు తెలిపారు. ఇవ్వాల అధికారంలో ఉన్న రేవంత్ సర్కార్ రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేస్తున్నందునే ప్రదాన పక్షంగా ఉన్న బీఆర్ఎస్ వారికోసం పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రేస్ ఆదికారంలోకి రావటానికి రైతులతో పాటు అన్ని వర్గాలను మబ్బ పెట్టి మోసపూరిత హామీలు ఇచ్చినట్లు తెలిపారు. ఎన్నికల్లో ఆరుగ్యారెంటీలు, 420 హామీలు ఇచ్చిన ఈ సర్కార్ ఇప్పటి వరకు అమలు చేయకపోవటం వల్లనే ఈ రైతు ధర్నా చేస్తున్నట్లు తెలిపారు. ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు విశ్రమించేది లేదన్న ఆయన ఈ ధర్నాకు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో పాటు మాజీ మంత్రి జగదీష్ రెడ్డి హాజరవుతున్న నేపథ్యంలో రైతులంతా స్వచ్ఛందంగా హాజరు కావాలని కోరారు.

### బాధిత రైతులంతా మహాధర్నాకు హాజరు కావాలి..

కాంగ్రేస్ సర్కార్ రైతు భరోసా, భీమా రానివారు, రుణామాఫీ కానివారు, 24గంటల కరెంట్ అందని వారంతా రైతు బాదితులేనని.. వారంతా స్వచ్ఛందంగా ఈ నెల 21న నల్లగొండలో నిర్వహించే రైతు మహాదర్నాకు రావాలని యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు కంచర్ల రామక్రిష్ణారెడ్డి అన్నారు. ఇది రాజకీయ సభ కాదని... మన బాద తేలియా చెప్పటానికే నిర్వహిస్తున్నందున బాదితులు ఎంత మంది ఉన్నారో వస్తేనే రేవంత్ సర్కార్కు మన బాద ఏంటో అర్థమైతుందని అన్నారు. గత ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలనే డిమాండ్ తో ఈ ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రేస్ ప్రభుత్వం పాలనపై దృష్టి పెట్టకుండా ఆరాచకానికి పాల్పడుతుందని, అందులో భాగంగానే ఇటీవల భూవనగిరిలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ద్వంసం చేసినట్లు తెలిపారు. ప్రతిపక్షం అడిగిన ప్రశ్నకు జవాబు చెప్పాలే తప్ప ప్రతీకార చర్యలు తీసుకోవటం సరికాదని, పోలీస్, అధికార యంత్రాంగం ఆదికార పార్టీకి కొమ్ము కాయకుండా చిత్త శుద్ధితో తమ విధులు నిర్వహించాలని సూచించారు.

### క్లాక్ టవర్ సెంటర్ ను పరిశీలించిన నేతలు..

కేటీఆర్ మహాధర్నాకు అనుమతి ఇవ్వాలని ఎస్పీ శరత్ చంద్ర పవార్ కు వినతి పత్రం అందచేసిన బీఆర్ఎస్ నేతలు ఆ తర్వాత క్లాక్ టవర్ సెంటరు పరిశీలించారు. 21న నిర్వహించే ధర్నాకు స్టేజీ ఎక్కడ వేయాలని, రైతులు అంచనాకు మించి హాజరైతే ఇబ్బందులు లేకుండా చేయాలనే ఆలోచనతో క్లాక్ టవర్ సెంటర్ మొత్తం తిరిగి పరిశీలించారు. అనంతరం అక్కడ ధర్నా ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎంసీ. కోటిరెడ్డి, నల్లగొండ మాజీ జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, మాజీ శాసన సభ్యులు గాదరి కిషోర్ కుమార్, చిరుమర్తి లింగయ్య, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, కంచర్ల భూపాల్ రెడ్డి, బొల్లం మల్లయ్య యాదవ్, నోముల భగత్, బీఆర్ఎస్ నాయకులు కంచర్ల క్రిష్ణారెడ్డి, నిరంజన్ వలి, కటికం సత్తయ్య గౌడ్, తండు సైదులు గౌడ్, రేగట్టి మల్లి ఖార్జున్ రెడ్డి, మందడి సైది రెడ్డి, బోనగిరి దేవేందర్, అభిమన్యు శ్రీనివాస్, రావుల శ్రీనివాస రెడ్డి, కొండూరు సత్య నారాయణ, మారగోని గణేష్ గౌడ్, జమాల్ ఖాద్రి, కందుల లక్ష్మయ్య, దేప వెంకట్ రెడ్డి, ఐతగోని యాదయ్య, లొడంగి గోవర్ధన్, మైనం శ్రీను, తుమ్మల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిపన్ను చెల్లించడం పట్ల తస్మాత్ జాగ్రత్త..!



**హాలియా, జనవరి 18 (ప్రజా జ్యోతి):** హాలియా మున్సిపాలిటీ పరిధిలోని వ్యాపారస్తులు గృహ యజమానుదారులు సంబంధిత పన్నులు చెల్లించేటపుడు జాగ్రత్త వహించాలని హాలియా మున్సిపల్ కమిషనర్ యం.రామ దుర్గా రెడ్డి తెలిపారు. సైబర్ నేరస్తులు మోసపూరిత సందేశాలు ఫోన్ కాల్ చేస్తూ వ్యాపారస్తులను, గృహ యజమానులకు పన్నులు చెల్లించాలని ఫోన్ కాల్స్ సందేశాలు పంపుతూ సైబర్ క్రైమ్ కు పాటుపడుతున్నారని వాటి పట్ల జాగ్రత్తగా ఉండి సంబంధిత బిల్లులు మున్సిపల్ బిల్ కలెక్టర్ల కు గాని లేక మున్సిపల్ కార్యాలయంకు విచ్చేసి పన్నులు చెల్లించి రసీదు పొందాలని హాలియా మున్సిపల్ కమిషనర్ యం రామదుర్గా రెడ్డి ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా 22వ, త్యాగరాజ ఆరాధనోత్సవాలు




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 18 (ప్రజాజ్యోతి):** సుధాబ్యాంకు 25 వ వార్షికోత్సవం మరియు 22వ త్యాగరాజ ఆరాధనోత్సవాలను సుధాబ్యాంకు చైర్మన్ మీలా మహదేవ్, శ్రీనివాస్ చిమట యుఎస్ ఎ లు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పోపూరి పల్లవి బ్రుందం ఆలపించిన కర్ణాటక శాస్త్రీయ సంగీత గాత్ర కచేరి శ్రోతలను ఆకట్టుకుంది. స్థానిక మారుతి విద్యామందిర్ విద్యార్థినులు చేసిన న్రత్యాలు అందరిని అలరించాయి. ఈ సందర్భంగా ప్రముఖ సంగీత విద్వాంసురాలు ద్వారం లక్ష్మిని నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. అంతకుముందు సుధాబ్యాంకు నుండి త్యాగరాజ స్వామి చిత్రపటంతో నగర సంకీర్తన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా, సుధాబ్యాంకు వైస్ చైర్మన్ పొనుగోటి నిర్మల, డైరెక్టర్ లు కక్కిరేణి చంద్రశేఖర్, భోనగిరి భాస్కర్, డాక్టర్ మీలా సందీప్, అనంతుల ప్రభాకర్, కామ్లేకర్ శంకర్ లాల్, ఏపూరు శ్రవణ్ కుమార్, భనావత్ సుజాత, ఎండి పెద్దిరెడ్డి గణేష్, ప్రముఖ వ్యాపారులు తోట శ్యామ్ ప్రసాద్, గందూరి శంకర్, గుండా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భూ సర్వేలో నిమగ్నమైన అధికారులు

### కొనసాగుతున్న రైతు భరోసా సర్వే

### సాగుచేయని భూములకు రైతు భరోసా కట్

*చింతపల్లి జనవరి18 (ప్రజాజ్యోతి)*



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతు భరోసా ప్రారంభమైంది.ప్రస్తుతం జిల్లాలోని రైతు భరోసా సంబందించిన సర్వేలో అధికారులు నిమగ్నమయ్యారు. ప్రస్తుతం అన్ని గ్రామాల్లో ఈ సర్వే కొనసాగుతుందనీ అధికారులు చెపుతున్నారు.దరఖాస్తు చేసుకున్న వారికీ ఇంటుకి వెళ్లి సర్వే నిర్వహిస్తున్నారు.గ్రామాలల్లో సర్వే నంబర్ల వారీగ లెక్కలు తీస్తు ఆయా భూముల వివరాలు సేకరిస్తున్నారు.ఈ నెల 26న స్కీమ్ నీ ప్రభుత్వం ప్రారంభించనుంది.అర్హులైన రైతుల ఖాతాల్లో పంటపెట్టుబడి సాయన్ని జమచేయనుంది.అయితే సర్వే పూర్తి అయ్యాకే ఖాతాల్లో డబ్బులు జమ కానున్నాయి.సర్వేలో భాగంగా చింతపల్లి మండలం తిర్మలాపురం గ్రామంలో సర్వే బృందం పర్యటించి వివిధ ఇటుక బట్టీలకు సంబందించిన సమాచారం సేకరించారు.అనంతరం ఈ స్కీమ్ కి యోగ్యత లేని భూములకు సంబందించిన వివరాలు స్థానికులను అడిగిన తెలుసుకున్నారు.సర్వేలో ఏఓ శ్రావణ కుమారి, ఏఈఓ ప్రియాంక, జూనియర్ అసిస్టెంట్ నవీన పాల్గొన్నారు

## సీపీఐఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

### సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున

*నాంపల్లి, జనవరి,18(ప్రజా జ్యోతి):*




భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభలు ఈనెల 25 నుండి 28 వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు పాలడుగు నాగర్జున అన్నారు. శనివారం నాంపల్లి మండల కేంద్రంలో సీపీఎం రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా పాలడుగు నాగార్జున మాట్లాడుతూ సీపీఎం ప్రజా సమస్యల కోసం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో ప్రాజెక్టుల సమస్యలు భూమిలేని నిరుపేదల సమస్యలు కార్మిక హక్కులు కార్మిక చట్టాలు రక్షణకై ఉద్యమాలు కొనసాగిస్తుందన్నారు.సీపీఐఎం జాతీయ గుర్తింపు కలిగిన పార్టీ నిరంతరం పేదలు కార్మికులు ఉద్యోగులు కష్టజీవులు హక్కుల కోసం పోరాడుతున్న పార్టీ ప్రజాస్వామ్యం లౌకిక విధానం సామాజిక న్యాయం కోసం అంకిత భావంతో ఉద్యమిస్తున్న పార్టీ సీపీఎం అన్నారు.ఈ రాష్ట్ర మహాసభల్లో అనేక ప్రజా సమస్యలపై చర్చించి దిశా నిర్దేశం చేయడం జరుగుతుందని, ఈ సభ జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాంపల్లి మండల సీపీఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి, లక్ష్మయ్య, వెంకటయ్య, జైపాల్ రెడ్డి, యాదగిరి, సైదులు, గోపాల్, లక్ష్మయ్య, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## వీఓఏ ల సంఘం బలోపేతానికి కృషి చేస్తా... ఉయ్యాల అజిత

*తిరుమలగిరి (సాగర్), జనవరి 18, (ప్రజాజ్యోతి):*



వీఓఏ ల సంఘం బలోపేతానికి కృషి చేస్తానని వీఓఏ ల సంఘం మండల అధ్యక్షురాలు ఉయ్యాల అజీత అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మార్కెట్ సబ్ యార్డులో నిర్వహించిన వీఓఏ (విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్) మండల కమిటీ ఎన్నికను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. వివోఏ మండల అధ్యక్షురాలుగా ఉయ్యాల అజిత కొంపెల్లి వివో2, ఉపాధ్యక్షులుగా ఆంగోత్ రూప్లా నాయక్ మేఘ్యతండా వివో 1, ప్రధాన కార్యదర్శిగా జటావత్ నాగేశ్వరరావు జానారెడ్డి కాలనీ వివో, సహాయ కార్యదర్శిగా వంగూరి జ్యోతి బోయగూడం వివో, కోశాధికారిగా రమావత్ కరుణ ఎర్ర చెరువుతండా వివో లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షురాలు అజిత మాట్లాడుతూ నా యొక్క ఎన్నికకు సహకరించిన వివోఏలు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో వివోఏలు ఆంగోత్ మీక్యానాయక్,లాలు నాయక్,బాలకృష్ణ,రమేష్‌నాయక్,లింగాల యాదగిరి, సైదా నాయక్, కృష్ణ నాయక్, కోటమ్మ, కవిత, ధనమ్మ, ఈశ్వరమ్మ, మౌనిక, రవి నాయక్, రామానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలపై అవగాహన సదస్సు

### రోడ్డు నియమ,నిబంధనలను తప్పక పాటించాలి

### జిల్లా రవాణా శాఖ అధికారి జి సురేష్ రెడ్డి

*సూర్యా పేట జిల్లా ప్రతినిధి జనవరి 18(ప్రజాజ్యోతి):*



రోడ్లపై జరిగే వాహనాల ప్రమాదాలపై ప్రతి ఒక్కరు జాగ్రత్త వహించాలని జిల్లా రవాణా శాఖ అధికారి జి సురేష్‌రెడ్డి అన్నారు.శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శాంతి నగర్ సుధాకర్ పి.వి.సి.ఫ్యాక్టరీలో పనిచేస్తున్న సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనం నడిపే వ్యక్తితో పాటు,పక్కన ఉన్న వ్యక్తి తప్పనిసరిగ సీటు బెల్టు ధరించడం ద్వారా ప్రమాదాలను నివారించుకోవచ్చు అని అన్నారు.వాహనదారులు రోడ్లు దాటేటప్పుడు రోడ్డుకు ఇరువైపులా చూసుకొని రోడ్డు దాటాలని చెప్పారు.ప్రభుత్వం నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పక ఆచరించాలని తెలిపారు.వాహనదారుడు తన వాహనాన్ని పార్కు చేసేటప్పుడు నిర్దేశిత పార్కింగ్ ప్రదేశంలో ప్రజలకు,ఇతర వాహనాలకు ఇబ్బందులు కలగకుండా పార్కింగ్ చేయాలని కోరారు.వాహనాల లైట్లను లైట్ ను ఎక్కువ కాంతివంతంగా లేకుండా చూసుకోవాలని చెప్పారు.వాహనాలు యూటర్న్ తీసుకునేటప్పుడు ప్రమాదాలను నివారించడానికి సిగ్నల్ ఇస్తూ,ముందు వెనక చూసుకొని నెమ్మదిగా వెళ్లాలని తెలిపారు.క్రమం తప్పకుండా మెయింటెనెన్స్ సరిగ్గా చూసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సుధాకర్ పివిసి కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ మీ లామహదేవ్,మోటార్ రవాణా అధికారి జయప్రకాష్‌రెడ్డి,ఏ ఆదిత్య,వెంకటేష్,సహాయ వాహన అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

*నకిరేకల్, జనవరి 18 (ప్రజాజ్యోతి)*

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని పురస్కరించుకొని నకిరేకల్ పట్టణంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నియోజకవర్గ మాజీ ఇంచార్జి యాతాకుల అంజయ్య, భువనగిరి పార్లమెంటు కమిటీ అధికార ప్రతినిధి నక్కారాం భనేష్ ముదిరాజ్, నాయకులు అంతటి రాములు గౌడ్, పసుపు లేటి క్రృష్ణా రెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## తెలుగుదనానికి ప్రతిరూపం ఎన్టీఆర్

### ★ ఘనంగా ఎన్టీఆర్ 29వ వర్ధంతి

### ★ టీడీపీ నల్గొండ పార్లమెంట్ అడహాక్ కమిటీ సభ్యులు మండవ వెంకటేశ్వర్లు



*గరిడేపల్లి,జనవరి 18(ప్రజా జ్యోతి):*

తెలుగుదనానికి ప్రతిరూపం ఎన్టీఆర్ అని టీడీపీ నల్గొండ పార్లమెంట్ అడహాక్ కమిటీ సభ్యులు మండవ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలో ఎన్టీఆర్ 29 వ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఉన్నత వర్గాల వారు ప్రజా ప్రతినిధులుగా రాజ్యమేలుతున్న రోజుల్లోనే ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ వర్గాల వారిని ప్రజా ప్రతినిధులుగా చేసి శాసన సభ,పార్లమెంట్ లలో అధ్యక్ష అని పిలిపించిన ఏకైక నాయకుడు ఎన్టీఆర్ అని కీర్తించారు. పటేల్,పట్వారి వ్యవస్థని రద్దు చేయడం, పేదలకు రెండు రూపాయలకే కిలో బియ్యం,మండల వ్యవస్థ ఏర్పాటు చేయడం,పక్కా భవనాలు నిర్మించడం, వృద్ధులకు,వితంతువులకు పెన్షన్ ప్రవేశ పెట్టడం లాంటి ప్రజల పాలన అందించాడన్నారు.ఎన్టీఆర్ ఆశయ సాధన కొరకు ప్రతి తెలుగుదేశం కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు.తెలంగాణలో తెలుగుదేశం పార్టీ నిర్మాణాత్మకమైన పాత్ర పోషిస్తుందని,భవిష్యత్తు రాజకీయాల్లో తెలుగుదేశం పార్టీ క్రియాశీలక పాత్ర పోషిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు కీసరి నాగయ్య,కస్తాల కనకరత్నం,పాతకోటి లింగారెడ్డి, మాచర్ల రవి,నందిపాటి రవీందర్, ఎస్ కే రహీం,తిరపయ్య, పాండు నాయక్,పి.లక్ష్మి,సుబ్బయ్య,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నడిగూడెంలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు.



*నడిగూడెం, జనవరి 18, ప్రజా జ్యోతి:*

నడిగూడెం మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల పార్టీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దేవరంగుల వీరన్న,పల్లపు నాగేశ్వరరావు, దుర్గారావు, గుడిపల్లి సీతయ్య, చిలికేశ్వరపు లింగరాజు, బూరుగడ్డ తామస్, కొల్లు గణేష్, నరసయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

*ఆత్మకూర్ ఎం జనవరి 18 (ప్రజా జ్యోతి)*

సరస్వతి విద్యాలయం ఆత్మకూర్ పాఠశాలలో ఆయాగా పనిచేస్తున్న రేణుక తండ్రి రాగీరు అంజయ్య అనారోగ్య కారణంతో ఇటీవల మరణించడం జరిగింది. పేదరికంలో ఉన్న వారి కుటుంబానికి పాఠశాల తరపున 10,000 రూపాయలు 25 కేజీల బియ్యం సహాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తౌర్ర విష్ణు ప్రిన్సిపాల్ పంజాల నర్సయ్య వైస్ ప్రిన్సిపాల్ ఐలయ్య ఉపాధ్యాయులు విష్ణు యాసిన్ సుధాకర్ మరియు మహేశ్వరి శైలజ కృష్ణవేణి లక్ష్మి ఉపేంద్ర మమత అప్రజిత సావిత్రమ్మ పాల్గొన్నారు .



## ప్రశాంతంగా నవోదయ పరీక్ష



తుంగతుర్తి, జనవరి 18, (ప్రజా జ్యోతి ):

తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో శనివారం నవోదయ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించినట్లు మండల విద్యాశాఖ అధికారి బోయిన లింగయ్య తెలిపారు. ఈ మేరకు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... మొత్తం 208 మంది విద్యార్థులకు గాను అందులో 153 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 55 మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు తెలిపారు. ఇట్టి పరీక్షలకు చీఫ్ సూపర్డెంట్ గా ఏ ప్రవీణ్ కుమార్ సిఎల్ఓ గా విష్ణు విధులు నిర్వహించారని తెలిపారు. ఈ పరీక్షలను నవోదయ విద్యాలయం చెలకుర్తి ప్రధాన చార్యులు ఆర్ నాగభూషణం. సందర్శించినట్టు తెలిపారు.

## డా ఎయస్ రావు పరీక్షలో జయ ప్రభంజనం

కోదాడ టౌన్, జనవరి 18 (ప్రజా జ్యోతి ):



పట్టణంలోని జయ ఒలంపియాడ్ స్కూల్ విద్యార్థులు ఐఐటి ఫౌండేషన్ కు కొలమానంగా పరిగణించబడుతున్న డా ఎ యస్ రావు అవార్డు కౌన్సిల్ వారు నిర్వహించిన 34వ సైన్స్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్ ఫైనల్ లెవెల్లో తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాలలో కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా ర్యాంకు సాధించి ప్రభంజనం సృష్టించారు అని పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ అన్నారు. శనివారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో అర్హత సాధించిన విద్యార్థిని, ఉపాధ్యాయులను జయవేణుగోపాల్ , డైరక్టర్లు జెల్లా పద్మ, బింగి జ్యోతి అభినందించి మాట్లాడారు. 10వ తరగతి నుండి సి హెచ్ అక్షయ్ (స్టేట్ 9వ ర్యాంకు) సాధించారు .ఈ సందర్భంగా అర్హత సాధించిన విద్యార్థిని , కృషి చేసిన అధ్యాపక బృందాన్ని కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ , డైరెక్టర్లు జెల్లా పద్మ, బింగి జ్యోతి, ప్రధానోపాధ్యాయులు చిలువేరు వేణు అభినందించారు. తమ అత్యుత్తమ ప్రోగ్రామ్ ద్వారా తమ విద్యార్థులు భవిష్యత్తులో ప్రతిష్ఠాత్మక ఐఐటి లలో కూడా ప్రవేశాలు సాధించగలరని తెలిపారు. తమపై విశ్వాసాన్ని ఉంచి అన్ని విధాల సహకరిస్తున్న తల్లిదండ్రులకు శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా న్యాయ సేవా యూనిట్ సభ్యుల నియామకం

హుజూర్ నగర్ జనవరి 18 (ప్రజా జ్యోతి )

సూర్యాపేట జిల్లా స్థాయిలో మైనర్ బాల బాలికల హక్కుల పరిరక్షణ కొరకు మానసిక వికలాంగుల మైనర్ బాల బాలికల హక్కుల పరిరక్షణ కొరకు జిల్లాస్థాయి న్యాయ సేవ యూనిట్ లను నియమిస్తూ సూర్యాపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి సింగిరెడ్డి గోవర్ధన్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి శ్రీవాణి అధ్యక్షతన పనిచేయనున్న ఈ రెండు యూనిట్లలో హుజూర్ నగర్ న్యాయస్థానాల నుండి స్థానిక న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, ఎంఎస్ రాఘవరావు లను, పారా లీగల్ వాలంటీర్లు ఖాసీం, అమల, లక్ష్మయ్య, సాయమ్మలను నియమిస్తూ ప్రధాన న్యాయమూర్తి ఉత్తర్వులు జారీ చేశారు. మైనర్ బాల బాలికల, మానసిక వికలాంగుల బాల బాలికల హక్కుల పరిరక్షణ కొరకు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి ఆదేశాల మేరకు పనిచేయవలసి ఉంటుంది. నియామకం పట్ల పలువురు న్యాయవాదులు హర్షవ్యక్తం చేశారు.





# గనుల విస్తరణకు ఓకే... ఉపాధి, అభివృద్ధి విస్మరిస్తే పోరే...!

### పెన్నా (అదానీ) సిమెంట్స్ ప్రజాభిప్రాయ సేకరణలో స్థానికులు

### సుమారు 330 లికిత పూర్వక దరఖాస్తుల అందించిన స్థానికులు, ఎన్జీవోస్

### ఎట్టకేలకు భారీ పోలీస్ బందోబస్తు నడుము ముగిసిన ప్రజాభిప్రాయ సేకరణ

మిర్యాలగూడ, జనవరి 18, (ప్రజాజ్యోతి ):







గనుల విస్తరణకు తామంతా మద్దతిస్తాం...కానీ గతంలో లాగా పరిసర గ్రామాల అభివృద్ధి, ఉపాధి కల్పనలో మాట తప్పితే మాత్రం తామంతా ఉద్యమించేందుకు సిద్ధమంటూ పెన్నా (అదానీ) సిమెంట్ పరిశ్రమ వద్ద శనివారం ఏర్పాటుచేసిన ప్రజాభిప్రాయ సేకరణలో స్థానికులు తమ అభిప్రాయాలను వెల్లడించారు.

దామరచర్ల మండలం గణేష్ పహాడ్ వద్ద 2001లో చాణిక్యసిమెంట్ పేరిట ఏర్పరిచేసిన పరిశ్రమను ఆపై పెన్నా గ్రూప్ కొనుగోలు చేసి పెన్నాసిమెంట్స్ గా మార్పు చేసింది. ఇటీవల ఈ కర్మగారాన్ని ఆదానీ గ్రూప్ కొనుగోలు చేసింది. నల్లగొండ సూర్యపేట జిల్లాలలో విస్తరించి ప్రస్తుతం ఉన్న గనులకు అదనంగా మరో 304 హెక్టార్లలో సున్నపురాయి వెలికి తీసేందుకు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఆధ్వర్యంలో రెండు జిల్లాల అదనపు కలెక్టర్లు శ్రీనివాసరావు, పి. రాంబాబు, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ ల సమక్షంలో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా పరిసర గ్రామాలైన గణేష్‌పహాడ్, శూన్యపహాడ్, మహంకాళి గూడెం, జాన్ పహాడ్, కల్మేట తండా తదితర గ్రామాల నాయకులు ప్రజలు, పర్యావరణవేత్తలు, ఎన్జీవోస్ తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. స్థానికుల తరపున ముందుగా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్ ) మాట్లాడుతూ పరిశ్రమ యాజమాన్యానికి స్థానిక సమస్యలను ఎకరవు పెట్టాడు. అభివృద్ధికి ఉపాధి కల్పనకు కచ్చితంగా సహకరించాల్సింది అని అంటూ డిమాండ్ చేశాడు. అదానీ లాంటి పెద్ద సంస్థ సిమెంట్ ఫ్యాక్టరీని టేక్ ఓవర్ చేయటం, గనుల విస్తరణ చేపట్టడం ఆమోదయోగ్యమైనప్పటికీ, మొట్టమొదట కర్మాగారం ఏర్పాటు చేసిన సందర్భంలో ఇచ్చిన హామీలే ఇంతవరకు నెరవేర్చలేదని, స్థానికులకు అరకొర ఉద్యోగాలతో సరిపెట్టారని, సరైన వేతనం, సదుపాయాలు కల్పించడంలో గత యాజమాన్యాలు విఫలమయ్యాయని అన్నారు. ప్రస్తుతం ఉన్న స్థానిక ఉద్యోగులను కూడా ఇతర ప్రాంతాలకు బదిలీ చేస్తారని సమాచారం ఉందని అలా చేస్తే ఊరుకోబోమని, నిర్ణయాన్ని మార్చుకోవాలన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ కోసం ప్రతిసారి కల్లబొల్లి మాటలు చెప్పే యాజమాన్యం, ఆ పైన వాటిని నెరవేర్చకపోగా, కర్మాగార పరిసరాలలోకి ఎవరిని అనుమతించే పరిస్థితి ఉండదని ఆరోపించారు. సి ఎస్ ఆర్ నిధులు పరిసర గ్రామాల అభివృద్ధికి ఖర్చు చేయకుండా గత ప్రభుత్వం మాటలు విని ఇతర ప్రాంతాలలో నిధులు ఖర్చు చేశారని ఆరోపించారు. గత యాజమాన్యాలలా కాకుండా పరిసర గ్రామాల అభివృద్ధిలో, స్థానికుల ఉపాధి కల్పనలో అదానీ యజమాన్యమైన చొరవ చూపాలని గంటాపథంగా తెలిపారు. గతంలో లాగే మాట తప్పితే ఉద్యమిస్తామని హెచ్చరించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పర్యావరణవేత్తలు, ఎన్జీవోస్ లలో ఒకరిద్దరు మినహా విస్తరణకు అనుకూలంగా అభిప్రాయం వ్యక్తం చేశారు. అనంతరం దాదాపు 330 లిఖిత పూర్వక దరఖాస్తులు అందజేశారు. కర్మాగారం జి. యం. సుబ్బు లక్ష్మణన్ మాట్లాడుతూ పరిసర గ్రామాల అభివృద్ధికి పూర్తిస్థాయి లో సహకరిస్తామని హామీ ఇచ్చారు. లగచర్ల సంఘటన దృష్టిలో ఉంచుకొని ఇప్పటికీ రెండు సార్లు వాయిదా పడ్డ ప్రజాభిప్రాయ సేకరణ మరోసారి అలా జరగకుండా రెండు జిల్లాల పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆందోళన చేస్తారన్న అనుమానం ఉన్న వారిని ముందస్తు అరెస్టులు చేశారు. పరిసర గ్రామాలలో భారీగా పోలీసులు మోహరించారు. ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి బోర్డు ఈ ఈ విజయలక్ష్మి, పలు గ్రామాల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## అసంపూర్తిగా ఉన్న కాలువలను పూర్తి చేసి సాగు నిరు అందించాలి

నాగారం జనవరి 18 ప్రజా జ్యోతి.



నాగారం మండల పరిధిలోని లక్ష్మాపురం ఆయకట్టు శివారులో అసంపూర్తిగా ఉన్న ఎస్సారెస్పీ పిల్ల కాలువలను పూర్తి చేసి చివరి ఆయకట్టు రైతుల వరకు ఎస్ఆర్ఎస్పీ సాగునీటిని అందించాలని కోరుతూ శనివారం మండల పరిధిలోని లక్ష్మాపురం రైతులు ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా అసంపూర్తిగా వదిలిన కాలువలోకి దిగి నిరసన తెలిపారు. అనంతరం బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు దేశగాని నరసయ్య మాట్లాడుతూ భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు స్పందించి కాలువను పూర్తి చేయించాలని డిమాండ్ చేశారు. అసంపూర్తిగా ఉన్న కాలువల వలన సాగు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు శాగంటి నరసయ్య మల్లయ్య ఉప్పలయ్య నరేష్ సత్తయ్య సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికీ..... అక్రమంగా నిర్బంధించారు...!

### –సామాజిక కార్యకర్త నక్క శ్రీనివాస్

మిర్యాలగూడ, జనవరి 18, (ప్రజాజ్యోతి ):



హైకోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ...పెన్నా సిమెంట్ యాజమాన్యం కు తలొగ్గి పోలీసులు తనను అక్రమంగా నిర్బంధించారని సామాజిక కార్యకర్త నక్క శ్రీనివాస్ ఆరోపించారు. శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దామరచర్ల మండలం గణేష్ పాడు వద్ద నెలకొల్పిన పెన్నా సిమెంట్స్ యాజమాన్యం చేస్తున్న అక్రమాలపై శూన్యం పాడు గ్రామానికి చెందిన స్థానికుడి నైన తాను ఏళ్ల తరబడి పోరాటాలు చేస్తున్నానని, కోర్టులో కేసు వేసి న్యాయపోరాటం చేస్తున్నానని తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా పెన్నా సిమెంట్స్ ను కొనుగోలు చేసిన ఆదానీ గ్రూప్ గనుల విస్తరణ కోసం ఏర్పాటుచేసిన ప్రజాభిప్రాయ సేకరణ లో తన వాదనలు, అభిప్రాయాలూ వినాలని, వాటిపై తనకు పూర్తి వివరాలు అందచేయాలని, వాటిని రికార్డు చేసి కేంద్ర ప్రభుత్వానికి నివేదించాలని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి స్పష్టంగా ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ, శనివారం నాటి ప్రజాభిప్రాయ సేకరణ సందర్భంగా యాజమాన్యం ప్రోద్భలంతో సూర్యాపేట జిల్లా పోలీసులు తెల్లవారుజామునే తనను అదుపులోకి తీసుకున్నారని, అక్రమంగా నిర్బంధించారని, ప్రజాభిప్రాయ సేకరణ ముగిసిన తర్వాత తనను వదిలివేశారని ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రజాస్వామ్యంలో కోర్టు ఉత్తర్వులను అమలు చేయాల్సిన వారే, వాటిని బేఖాతరు చేయటం విడ్డూరంగా ఉందన్నారు. తనకు జరిగిన అన్యాయంపై తిరిగి తాను హైకోర్టును ఆశ్రయించనున్నట్లు తెలిపాడు.

# నా ప్రజలకు అన్యాయం జరిగితే.....ముందుండి ఉద్యమిస్తా....!

**–ఎమ్మెల్యే బి ఎల్ ఆర్**

**–ప్రజాభిప్రాయ సేకరణలో పెన్నా (అదానీ) సిమెంట్స్ యాజమాన్యానికి తేల్చి చెప్పిన ఎమ్మెల్యే**

**–పరిసర గ్రామాల అభివృద్ధి, ఉపాధి కల్పన విస్మరించొద్దంటూ విన్నపం**

**–ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి సహకరించాలి**





*మిర్యాలగూడ, జనవరి 18, (ప్రజాజ్యోతి ):*

ప్రజాభిప్రాయ సేకరణలో మాయ మాటలతో, కల్లబొల్లి హామీలతో ప్రజలను మభ్యపెట్టి... ఆపై గత యాజమాన్యాల లాగా మాట తప్పి నా ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే... వారు ఎన్నుకున్న నాయకుడిగా ముందుండి యాజమాన్యంపై ఉద్యమిస్తామని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) పెన్నా ( అదానీ ) సిమెంట్స్ యాజమాన్యాన్ని ఘాటుగా హెచ్చరించారు. శనివారం దామరచర్ల మండలం గణేష్‌పహాడ్ వద్ద పెన్నా (అదానీ)సిమెంట్స్ కన్నడ విస్తరణ కోసం ఏర్పాటుచేసిన ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొన్న ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడారు. గత 24 సంవత్సరాలుగా యాజమాన్యంతో తమకు అనుబంధం ఉన్నప్పటికీ, తనపై నమ్మకంతో కులమతాలకతీతంగా గెలిపించిన ప్రజలే ముఖ్యమని అన్నారు. గత యాజమాన్యాలు పరిసర గ్రామాల అభివృద్ధి, స్థానికులకు ఉపాధి అవకాశాలు విస్మరించారని అన్నారు. ఈ ప్రాంతంలో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న గిరిజనులు ఎక్కువగా ఉంటారని వారికి కనీస సౌకర్యాలు కల్పించడం లో కూడా యజమాన్యాలు విఫలమయ్యాయి అన్నారు. సిఎస్ ఆర్ నిధులను పక్కదారి పట్టించి ఇతర నగరాలకు తరలించారని, ఇక్కడ అభివృద్ధి మాత్రం కుంటుపడిందన్నారు. సరైన రవాణా సౌకర్యం లేని గణేష్‌పహాడ్ గ్రామస్తుల కోసం మూసీ నదిపై వాడపల్లి ని అనుసంధానం చేస్తూ బ్రిడ్జి నిర్మింస్తామని ఏళ్ల తరబడి ఇచ్చిన హామీ అమలుకు నోచుకోలేదన్నారు. నూతన యాజమాన్యం బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి నిధులు మంజూరు చేసిందని, అదేవిధంగా మరో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం కోసం స్థానికంగా ఉన్న పెన్నా, ఇండియా సిమెంట్స్, యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ కర్మాగారాలు సమన్వయంతో ముందుకు రావాలని అన్నారు. ఇకపై సిఎస్ఆర్ నిధులు స్థానిక గ్రామాల కోసమే ఖర్చు చేయాలని, ఇతర ప్రాంతాలకు తరలిస్తే సహించబోమని అన్నారు. అరకొరగా ఇచ్చిన స్థానిక ఉద్యోగులకు ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లు ఇచ్చిన దాఖలాలు లేవని పైగా వారిని ఇతర ప్రాంతాలకు బదిలీ చేసేందుకు యాజమాన్యం ప్రయత్నిస్తున్నట్టుగా తన దృష్టికి వచ్చిందని, ఆ నిర్ణయాన్ని మార్చుకోవాలని కోరారు. కూలీలకు 25 శాతం వేతనం పెంచి ఇవ్వాలని అన్నారు. కాలుష్య నియంత్రణ కోసం విరివిగా మొక్కలు నాటాలని, ఆ పనులను స్థానికులకు అప్పగించాలని కోరారు. ఇక్కడి ఖనిజ సంపదను వినియోగిస్తూ లాభాలను ఆర్జించే యాజమాన్యాలు అభివృద్ధి నిధులను ఇక్కడే ఖర్చు చేయాలని తేల్చి చెప్పారు. గత యాజమాన్యాల లాగానే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రజలు చేసే ఉద్యమానికి తాను ముందుండి పోరాడుతానని ఘాటుగా హెచ్చరించారు. ఆ పైన మాట్లాడిన స్థానికులు ఎమ్మెల్యే బిఎల్ఆర్ అభిప్రాయమే ఆమోదయోగ్యమంటూ ఈలలు, చప్పట్లతో పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే అభిప్రాయం మేరకు అభివృద్ధికి తోడుంటామని మేనేజర్ సుబ్బు లక్ష్మణన్ హామీ ఇచ్చారు.

## ఎస్ఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా ఐదవ మహాసభలను జయప్రదం చేయండి

**జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతల శివ లావుడియా రాజు**

*భువనగిరి,జనవరి 18, (ప్రజాజ్యోతి )*




జనవరి 31,ఫిబ్రవరి1 తేదీలో పోచంపల్లిలో జరిగే భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) యాదాద్రి భువనగిరి జిల్లా 5వ మహాసభలను జయప్రదం చేయాలని,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతల శివ లావుడియ రాజు కోరారు. శనివారం రోజున భువనగిరి జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య కళాశాల ముందు ఎస్ఎఫ్ఐ,5వ జిల్లా మహాసభ కరపత్రాలు ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. అధ్యాయనం,పోరాటం అనే ఆచరణాత్మక నినాదంతో స్వాతంత్రం,ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాలతో 1970 ఏర్పడి నాటి నుండి నేటి వరకు విద్యారంగా సమస్యలపై రాజీలేని,పోరాటం నిర్వహిస్తూ దేశంలోని అగ్రగామి విద్యార్థి సంఘంగా ఉంది,దేశంలో అధికారంలో బిజెపి ప్రభుత్వం విద్యారంగంలో మతోన్మాద భావాలు చూపిస్తూ దేశ విశ్వ విద్యాలయంలో అభ్యుదయ బావాజలంపై,దాడులు పెంచుతుందని శాస్త్రీయ విధానాన్ని వక్రీకరిస్తూ విద్యార్థులకు పూకటి పురాణాలు వల్లించి వారి మెదడులను ముద్దుపరిచే విధానాలను అవలంబి స్తుందని మండి పడ్డారు. అదేవిధంగా గత బి ఆర్ఎస్ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వాలు విద్యా ప్రవేటికరనను ప్రోత్సహిస్తూ బడుగు బలహీన వర్గాలకు విద్యను అందని ద్రాక్షర చేస్తుందని,అన్నారు మహాసభలకు విద్యావేత్తలు ఉపాధ్యాయులు సహకరిం చగలరని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఈర్లరాహుల్,జిల్లా కమిటీ సభ్యులు భవాని శంకర్ జిల్లా నాయకులు ప్రశాంత్ కిషోర్ మమత,సోనీ చైతన్య కుమార్ రెడ్డి పారిజాత పాల్గొన్నారు.

## ఎస్సై కృష్ణమాచారి కి సన్మానం

*నకిరేకల్, జనవరి 18 (ప్రజా జ్యోతి )*



1989 బ్యాచ్ చెందిన ఏఎస్ఐ నుండి ఎస్ఐగా పదోన్నతి పొందిన గడగోజు కృష్ణమాచారికి నకిరేకల్ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ కమిటీ, కార్పెంటర్స్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. అనంతరం శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఎస్సై కృష్ణమాచారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన మాట్లా డుతూ శాంతి భద్రతల పరిరక్షణ కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ కమిటీ చైర్మన్ మోపూరి చంద్రమౌళి, సభ్యులు సంకోజు నారాయణ, సిద్ధోజు బిక్షమాచారి, తాటికొండ లక్ష్మయ్య, గడగోజు నరసింహాచారి, ధనుంజయ్య, వెంకటాచారి, విశ్వజ్ఞాచారి, నరసింహ చారి, కృష్ణమాచారి, మదనాచారి, సత్యనారాయణ, సతీష్, వాసు, బ్రహ్మాచారి పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

**టిడిపి వల్లనే తెలుగుజాతికి గుర్తింపు**

*సంస్థాన్‌నారాయణపురం,జనవరి 18, (ప్రజాజ్యోతి ):*



స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధినేత ఎన్టీ రామారావు 29వ వర్ధంతిని సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో శనివారం ఆ పార్టీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి భువనగిరి పార్లమెంట్ కమిటీ సభ్యుడు శ్రీపతి రామ్ రెడ్డి మాట్లాడుతూ ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీ పెట్టడం వల్లనే తెలుగు జాతికి ప్రపంచంలో గుర్తింపు వచ్చిందన్నారు. పార్టీని స్థాపించిన కేవలం 9 నెలల లోనే అధికారంలోకి తెచ్చాడన్నారు. రెండు రూపాయలకే కిలో బియ్యం, మండలాల వ్యవస్థ, పటేల్ పట్వారి వ్యవస్థల రద్దు వంటి పథకాలను ప్రవేశపెట్టాడన్నారు. పేదలకు కూడు గూడు గుడ్డ అనే సిద్ధాంతంతో అనేక సంక్షేమ పథకాలను అమలు చేశాడన్నారు. ఎన్టీఆర్ ను తెలుగుజాతి ఉన్నంతవరకు గుర్తు చేసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు కొలను వేణుగోపాల్ రెడ్డి, డాక్టర్ కాటేపల్లి వెంకటేశం గౌడ్, నీళ్ల జంగయ్య ముదిరాజ్, బొల్లేపల్లి భగవంత్, నర్రి నరసింహ, ముత్యాల బిక్షపతి, బొడ్డుపల్లి అంజయ్య, దాత్రిక విఠలయ్య, గంటిల రాములు, వెంకటయ్య, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటిక ప్రతిపాదిత స్థల పరిశీలన

**★ మంత్రి ఉత్తమ్ హామీ అమలు దిశగా అడుగులు**



*చింతలపాలెం జనవరి 18 (ప్రజాజ్యోతి ):*

చింతలపాలెం మండల కేంద్రంలో దళిత స్మశాన వాటిక ప్రతిపాదిత స్థలాన్ని హుజూర్‌నగర్ ఆర్డీఓ శ్రీనివాసులు శనివారం పరిశీలించారు. దళితుల కోసం ప్రత్యేక స్మశాన వాటిక ఏర్పాటు చేస్తామని నాడు ఎన్నికల ప్రచారంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు ఆర్డీఓ శ్రీనివాసులు, స్థానిక తహసీల్దార్ సురేందర్ రెడ్డితో కలిసి స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా స్థానిక దళితులు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి, సిపిఐ జిల్లా నాయకులు ఉస్తేల నారాయణ రెడ్డి, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బాలచంద్రుడు, సిపిఐ నాయకులు వీరబాబు,మండల కాంగ్రెస్ యూత్ నాయకులు సురేందర్, రాజు, యేసు, ప్రభాకర్, రామారావు, శ్యామ్ పాల్గొన్నారు.

## మన అమ్మకు మనసారే మనసారా కార్యక్రమం




*నకిరేకల్ జనవరి 18 (ప్రజా జ్యోతి )*

పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీ శైవ క్షేత్ర వనితా శక్తి ఇంటర్నేషనల్ నకిరేకల్ మండలం గ్రూప్ 6 ఆధ్వర్యంలో శనివారం రజిత ఇంటి నుండి ఒడిబియ్యం వెంకటేశ్వర స్వామి ఆలయంలో అమ్మవారి సమర్పించి మన అమ్మ కు మనసారే మనసారా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దుర్గామాత గుడి చైర్మన్ బ్రహ్మదేవర పద్మ, అధ్యక్షురాలు రావిరాల కవిత, సల్ల రామ, మూడుదుడ్ల వెంకటలక్ష్మి, కాసర్ల లక్ష్మి, సరిత, వసంత, రమా, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సిపిఎం రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి

*నకిరేకల్ జనవరి 18 (ప్రజా జ్యోతి )*

ఈనెల 25నుండి 28 వరకు సంగారెడ్డి జరిగే సిపిఎం నాలుగో రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని నర్ర రాఘవరెడ్డి భవనంలో ఆ పార్టీ రాష్ట్ర మహాసభల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కందాల ప్రమీల మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని అన్నారు. కేంద్రం లో బిజెపి మతోన్మాదాన్ని పెంచు పోషిస్తుందన్నారు. బడా పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తూ ప్రజలపై భారలు మోపుతుందన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందన్నారు. వెంటనే ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ మహాసభలో ప్రజా సమస్యలపై పోరాటాలు రూపొందిస్తామని ఆమె తెలిపారు. 25న జరిగే భారీ బహిరంగ సభను ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల పట్టణ కార్యదర్శులు రాచకొండ వెంకటేశ్వర్లు గౌడ్, వంటపాక వెంకటేశ్వర్లు, నాయకులు సిహెచ్. నాగమణి,ఆకుల భాస్కర్,వంటేపాక కృష్ణ, సాకుంట్ల నరసింహ, ఇందిర, బుచ్చిరాములు, జమదగ్ని పాల్గొన్నారు.



# నిరుపేదల ఆరాధ్యుడు ఎన్టీఆర్



**సూర్యా పేట జిల్లా ప్రతినిధి జనవరి 18(ప్రజాజ్యోతి ):**

నిరుపేదల ఆరాధ్యుడు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జ్ నాతల రాంరెడ్డి అన్నారు.శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రం ఎన్టీఆర్ పార్కులో 29వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అన్న సూక్తిని మొదటిసారిగా రాజకీయాలకు పరిచయం చేసిన మానవతావాది,నిరుపేదల జీవితాల్లో వెలుగు నింపిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు.బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించిన,స్త్రీలకు సాధికారతనిచ్చిన సంస్కర్త నందమూరి తారక రామారావు అన్నారు.సమసమాజాన్ని సాధించుకునేందుకు ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం పని చేసేందుకు కంకణబద్దులై ఉన్నామన్నారు.ఈ కార్యక్రమంలో ధరావతు వెంకన్న నాయక్,శెట్టిపల్లి సైదులు,గాజుల వెంకన్న, మామిడి వెంకన్న,ఏర్పుల లింగయ్య,ఆకారపు రమేష్,నకిరేకంటి నాగయ్య,శ్రీను,నర్సింగ్ నాగయ్య,గోవింద చారి,కుంటి కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# వైద్యులు,సిబ్బంది సమయపాలన పాటించాలి...!

**–జిల్లా వైద్యాధికారి పి. శ్రీనివాస్**



**మిర్యాలగూడ, జనవరి 18, (ప్రజాజ్యోతి ):**

వైద్యులు సిబ్బంది సమయపాలన పాటిస్తూ, ఆస్పత్రికి వచ్చే రోగులకు సకాలంలో వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ అన్నారు. మిర్యాలగూడ పట్టణంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్భవన్లో శనివారం డివిజన్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్యాధికారులు, ఎమ్ ఎల్ హెచ్ పి లు, సూపర్వైజర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎం సి హెచ్, ఇమ్యునైజేషన్, ఎన్ సి డి, సిడిఆర్, టిబి ప్రోగ్రాములపై సమీక్ష నిర్వహించారు. వైద్య సేవలు అందించే విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని, ప్రభుత్వం అందజేస్తున్న సౌకర్యాలను రోగులకు వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఉప వైద్యాధికారిణి డాక్టర్ గీతావాణి, డాక్టర్ కేసర్ రవి, డాక్టర్లు వేణుగోపాల్, కళ్యాణ్, కృష్ణకుమారి, అరుంధతి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# పోచంపల్లిలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

**భూదాన్ పోచంపల్లి, జనవరి 18(ప్రజాజ్యోతి )**

పట్టణ కేంద్రంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ఎన్టీఆర్ మానవతావాది నిరుపేదల జీవితాల్లో వెలుగు నింపిన మహనీయుడు అని సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు మీసాల నరసింహ హడక్ కమిటీ సభ్యులు బైరు లక్ష్మయ్య పట్టణ మాజీ అధ్యక్షులు భారత భూషణ్ సీనియర్ నాయకులు ఒలందాసు బక్కయ్య కుక్కలి మహేష్ నోముల వాసుదేవ్ మంత్రి రాములు లక్ష్మయ్య దూలం ధనంజయ కడవేరు శ్రీనివాస్ ఈపూరి బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



# తెలుగువారిలో రాజకీయ చైతన్యం రగిల్చిన మహానుభావుడు ఎన్టీఆర్

**–ఎమ్మెల్యే బి ఎల్ ఆర్**

**మిర్యాలగూడ, జనవరి 18, (ప్రజాజ్యోతి ):**



తెలుగువారిలో రాజకీయ చైతన్యం రగిల్చిన మహానుభావుడు అన్నా దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్ ) అన్నారు. ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా శనివారం పట్టణంలోని సాగర్ రోడ్ లో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజల అభివృద్ధి కోసం ఎన్నో పథకాలను తీసుకువచ్చిన ఘనత ఎన్టీఆర్ ది అన్నారు. ఆయన మార్గం అనుసరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాయం ఉపేందర్ రెడ్డి, చలపతిరావు, కట్టెబోయిన రామలింగం యాదవ్, దాసరాజు జయరాజు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న ఇన్విజిలేటర్లు

### ఓఎంఆర్ షీట్లపై తప్పుడు హాల్ టికెట్ నెంబర్లు బబ్లింగ్ చేసిన వైనం

### తప్పు తెలుసుకుని దిద్దడంతో

### ఓఎంఆర్ షీట్ కి బొక్క

### ఇష్టానుసారం గా వ్యవహరిస్తున్న ఇన్విజిలేటర్లు పై చర్యలు తీసుకోవాలి

### నవోదయ సెంటర్ ముందు ఆందోళన చేసిన విద్యార్థులు వారి తల్లిదండ్రులు

### టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

**కోదాడ టౌన్, జనవరి 18 (ప్రజా జ్యోతి ):**



కోదాడ పట్టణంలోని బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నవోదయ ఎంట్రన్స్ పరీక్ష కేంద్రంలో కొంతమంది ఇన్విజిలేటర్లు విద్యార్థుల జీవితాలతో చలగాటమాడుతున్నారు. శనివారం పట్టణంలోని బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నవోదయ ఎంట్రన్స్ పరీక్ష నిర్వహించారు. పరీక్షా సమయం కాగానే ఓఎంఆర్ షీట్ అందించారు. ఇన్విజిలేటర్ విద్యార్థుల హాల్ టికెట్ నెంబర్ ను బబ్లింగ్ చేశారు. కానీ రావులపెంట మోక్షిత్ అనే విద్యార్థి రోల్ నెంబర్ 3612924 కాగా 9612924గా బబ్లింగ్ చేయడంతో విద్యార్థి ఇన్విజిలేటర్ ను రోల్ నెంబర్ తప్పుగా దిద్దారు అని ప్రశ్నించాడు. దీంతో ఇన్విజిలేటర్ 9 అంకెను గట్టిగా రబ్ చేయడంతో రంధ్రం పడిందని అనంతరం మూడు అంకెలు బబ్లింగ్ చేసిందని తెలిపాడు. అదే విధంగా జి గాయత్రి అనే విద్యార్థిని రోల్ నెంబర్ 3612963 ని కూడా తప్పుగా బబ్లింగ్ చేసినట్లు ఆరోపించారు. విద్యార్థులు గత రెండు సంవత్సరాలుగా నవోదయ ఎంట్రన్స్ పరీక్ష కోసం శిక్షణ తీసుకున్నారు అని తెలిపారు. తీరా పరీక్షా కేంద్రంలో వారి జీవితాలతో తప్పుడు హాల్ టికెట్ నెంబర్లు వేసి ఇన్విజిలేటర్లు చెలగాటం ఆడారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై సదరు నవోదయ సెంటర్ ఇన్సిరేటర్లన పరీక్ష నిర్వాహకులను విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నించగా ఏం చేస్తారో చేసుకోండి అని తెలిపారని వాపోయారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొన విషయాన్ని ఆరా తీశారు. వారిని పోలీస్ అధికారులు స్పందించి విద్యార్థులకు న్యాయం చేయాల్సిందిగా విద్యార్థులు వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

# రెండు ప్రైవేట్ బస్సులు ఢీ

### ఇద్దరు మృతి,ఐదుగురికి గాయాలు

### కేసు నమోదు చేసి విచారణ చేపట్టిన సీఐ వీర రాఘవులు

**సూర్యా పేట జిల్లా ప్రతినిధి జనవరి 18(ప్రజాజ్యోతి ):**



అర్ధరాత్రి హైద్రాబాద్ – విజయవాడ జాతీయ రహదారి ఎన్ హెచ్ 65 పై సూర్యాపేట ఎస్వీ ఇంజనీరింగ్ కాలేజి మూల మలుపు వద్ద రోడ్డు ప్రమాదం ముందు వెళ్తున్న ప్రైవేట్ బస్సుని వెనుక నుండి ఢీ కొట్టిన మరో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాదంలో ఇద్దరు మృతి,ఐదుగురికి గాయాలయ్యాయి.వివరాల్లోకి వెళ్తే సూర్యాపేట ఎస్వీ ఇంజనీరింగ్ కాలేజి మలుపు వద్ద శనివారం తెల్లవారుజామున గుంటూరు నుండి హైద్రాబాద్ వెళ్తున్న యోలో ట్రావెల్స్ బస్సు స్పీడ్ బ్రేకర్స్ ఉండటంతో బ్రేక్ వేసి నెమ్మదిగా వెళ్తుండగా వెనుక నుండి వేగంగా వచ్చిన జింగ్ ట్రావెల్స్ ప్లస్ బస్సు బలంగా ఢీ కొట్టి రోడ్డు పక్కకు దూసుకెళ్లింది దీంతో జింగ్ ట్రావెల్స్ బస్సు ముందు అద్దం పగిలి అక్కడే ఉన్న బస్సు క్లినర్ సాయి ప్రమాద ధాటికి బయటికి ఎగిరి బస్సు ముందుకు చక్రాల కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు.ముందు వెళ్తున్న యోలో ట్రావెల్స్ బస్సులో ప్రయాణిస్తున్న పాషా అనే ప్రయాణీకుడు ప్రమాద కుదుపుకి గుండెపోటుతో మరణించగా మొత్తంగా ఐదుగురు ప్రయాణీకులు గాయపడ్డారు.విషయం తెలుసుకున్న సూర్యాపేట పట్టణ పోలీసులు మృతులను,క్షతగాత్రులను సూర్యాపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించి,ట్రాఫిక్ అంతరాయం ఏర్పడకుండా అడ్డంగా ఉన్న బస్సును తొలగించి యధావిధిగా వాహనాలు ప్రయాణించేలా చర్యలు చేపట్టారు.యోలో బస్సు నిర్వాహకుల ఫిర్యాదు మేరకు పట్టణ సీఐ వీర రాఘవులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టామని తెలిపారు.

# ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా కమ్మ సంఘం ఆధ్వర్యంలో ఉచిత అన్నదానం

**మిర్యాలగూడ, జనవరి 18, (ప్రజాజ్యోతి ):**



మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి వేడుకలను శనివారం మిర్యాలగూడ పట్టణంలోని ఎన్టీఆర్ కాంప్లెక్స్ లో కమ్మ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే సోదరుడు నల్లమోతు సాంబశివరావు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పచ్చ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉచిత అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకుడు కర్నాటి రమేష్, కూనాల గోపాలకృష్ణ, పొట్ల వెంకటేశ్వరరావు, పని కుమార్, తిరుమల పాలు సురేష్, కట్కూరి శ్రీను, పరిమి రామ అవతారం, అన్నపర్తి గంగాధర్, చిన్నం రమేష్ బాబు, మాశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ సేవా సమితి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి

### పేదల పక్షపాతి ఎన్టీఆర్

### తెలుగు ప్రజల ఆరాధ్య దైవం ఎన్టీఆర్

### కాకతీయ సేవా సమితి సభ్యులు



**కోదాడ టౌన్, జనవరి 18 (ప్రజా జ్యోతి):**

పేదల బడుగు బలహీన వర్గాల పక్ష పాతి ఎన్టీఆర్ అని పలువురు కాకతీయ సేవాసమితి సభ్యులు పేర్కొన్నారు. శనివారం ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా కోదాడ పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్ లో ఉన్న విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నాడు ఎన్టీఆర్ పేదల కొరకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రాజ్యాధికారంలో బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేసి ప్రజల గుండెల్లో నేటికీ చిరస్థాయిగా నిలిచిపోయారని వారు చేసిన సేవలను కొనియాడారు. అనంతరం పేదలకు స్వీట్లు, పులిహోర అల్పాహారాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు. పాండురంగారావు, రావెళ్ల సీతారామయ్య, వైద్యులు డాక్టర్ జాస్తి. సుబ్బారావు, వేమూరి సురేష్,గంట. సత్యనారాయణ, పోటు. రంగారావు, మందారపు అనంత రాములు, బత్తినేని హనుమంతరావు, కాకర్ల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుజాతికి గుర్తింపు తెచ్చిన మహనీయుడు ఎన్టీఆర్

### ఎన్టీఆర్ సేవలు మరువలేనివి

### తెదేపా రాష్ట్ర నాయకులు గుల్లపల్లి సురేష్



**కోదాడ టౌన్, జనవరి 18 (ప్రజా జ్యోతి):**

ప్రపంచంలో తెలుగుజాతికి గుర్తింపు తెచ్చిన మహనీయుడు ఎన్టీఆర్ అని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర నాయకులు గుల్లపల్లి సురేష్ అన్నారు. శనివారం ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా పార్టీ నాయకులు, శ్రేణులతో కలిసి పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్డు వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పేదలకు అల్పాహారాన్ని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ అవకాశాలు ఇచ్చినా సమ సమాజవాది మహిళలకు సమాన హక్కులు కల్పించిన అభ్యుదయవాది అనీ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అని చాటిచెప్పిన మహనీయుడు అని అన్నారు. ఈ సందర్భంగా వారు చేసిన సేవలను స్మరించారు. ఈ కార్యక్రమంలో బత్తిని రవీంద్ర, చావా హరినాథ్, షేక్ బాబా షర్ఫుద్దీన్, నెల్లూరి వెంకటేశ్వరరావు, లింగా జగన్మోహన్ రావు, రేవంత్ రెడ్డి, సురేష్, రాధాకృష్ణ, దండా నాగేశ్వరరావు, మాదాల రాంబాబు, హనుమంతరావు, వేణుగోపాల్, నర్రా రమేష్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి

### పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్

### తెలుగుదేశం పార్టీ కోదాడ నియోజకవర్గ ఇన్చార్జి ఓరుగంటి ప్రభాకర్



**కోదాడ టౌన్, జనవరి 18 (ప్రజా జ్యోతి):**

తెలుగు జాతి గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప మహనీయుడు ఎన్టీఆర్ అని కోదాడ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ఓరుగంటి ప్రభాకర్ అన్నారు. శనివారం ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మున్సిపాలిటీ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పేదలకు అల్పాహారాన్ని పంపిణీ చేసి మాట్లాడారు. రాజ్యాధికారంలో బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేశారని పేదలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో వారు చిరస్థాయిగా నిలిచిపోయారని ఈ సందర్భంగా వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎర్నేని బాబు, డాక్టర్ సుబ్బారావు, జనపనేని కృష్ణ, వేమూరి సుధాకర్, కొల్లు వెంకటేశ్వరరావు, గౌని శ్రీనివాస్, గద్దె మురళి, చింతల కొండల్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బషీర్ కు ఘన సన్మానం

### బషీర్ కు పదవి రావడం శ్రమజీవులకు దక్కిన గౌరవం

### గంధం పాండు ఆధ్వర్యంలో బషీర్ కు ఘన సన్మానం



**కోదాడ టౌన్, జనవరి 18 (ప్రజాజ్యోతి):**

కోదాడ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా నియామకమైన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ బషీర్ ను 34 వార్డులో గంధం పాండు ఆధ్వర్యంలో పలువురు శనివారం గాంధీనగర్, హరిజనవాడలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బషీర్ మాట్లాడుతూ తనకు వచ్చిన ఈ పదవితో అన్ని వర్గాల ప్రజలకు ముఖ్యంగా పేదలకు తన శక్తి వంచన లేకుండా సేవ చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా బషీర్ ను పలువురు అభినందిస్తూ శాలువాలు, పూల బొకేలు అందజేసి స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 34వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు గంధం పాండు, గంధం రంగయ్య, కుడుముల చిన్న వెంకయ్య, కాంపాటి పుల్లయ్య, చింతాబాబు, గంధం రామకృష్ణ, కలకొండ గోపయ్య, కత్తి సైదులు, కాంపాటి శ్రీను, కర్ల కాంతయ్య, కుడుముల వంశీ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ప్రభుత్వ ఉద్యోగి మృతి

**మునగాల జనవరి 18(ప్రజా జ్యోతి):–**

మునగాల మండలం తాడువాయి గ్రామానికి చెందిన గట్టు ఉపేందర్ రావ్ మఠంపల్లి మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్నారు. శుక్రవారం సాయంత్రం విధులు నిర్వహించుకుని తన స్వగ్రామమైన తాడువాయి వస్తుండగా మునగాల మండల కేంద్రంలో తాను నడుపుతున్న ద్విచక్ర వాహనం అదుపుతప్పి డివైడర్ను ఢీకొట్టడంతో బలమైన గాయాలు కావడంతో కోదాడలోని ప్రైవేట్ హాస్పటల్ కు 108 సహాయంతో తరలించగా చికిత్స పొందుతూ శనివారం ఉదయం మరణించినట్లు మునగాల ఎస్సై బి ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఉపేందర్ భార్య సృజన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## ఉప్పుగండ్ల శ్రీనును పరామర్శించిన ఎర్నేని



**కోదాడ టౌన్, జనవరి 18 (ప్రజా జ్యోతి):**

టిడిపి నాయకులు ఉప్పు గండ్ల శ్రీనివాసరావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. హైదరాబాదులో చికిత్స అనంతరం ప్రస్తుతం కోదాడ పట్టణంలో తన ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. శనివారం శ్రీనివాస రావును కాంగ్రెస్ పార్టీ నాయకులు కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకట రత్నం బాబు పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. శ్రీనివాస రావు మంచి వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి అని వారు త్వరగా కోలుకొని క్రియాశీల రాజకీయాలలో రాణించాలని ఆయన ఆకాంక్షించారు. వారి వెంట ఎర్రవరం పిఎస్ఎ చైర్మన్ నల్లజాల శ్రీనివాస రావు, రావెళ్ల కృష్ణారావు, వేమూరి విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## మతిస్థిమితం లేని వ్యక్తి ఆశ్రమానికి తరలింపు

### చొరవచూపిన అధికారులు, జర్నలిస్ట్



**సూర్యా పేట జిల్లా ప్రతినిధి జనవరి 18(ప్రజాజ్యోతి):**

గత కొన్ని నెలలుగా మతిస్థిమితం లేని వ్యక్తి సూర్యాపేట పట్టణంలోని శాంతి నగర్ రిలయన్స్ (జియో) బంక్ పక్కన ఉన్న చెట్లను నివాసంగా ఏర్పాటు చేసుకొని ఉంటున్నాడు.సూర్యాపేట సివిల్ సప్లై డీటి నాగలక్ష్మి చొరవతో,ఆదాబ్ హైదరాబాద్ దినపత్రిక జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శిగ సురేష్ గౌడ్,చివ్వెంల ఎస్.ఐ మహేశ్వర్ సహకారంతో శనివారం ఉదయం రోడ్డువెంట దీనస్థితిలో ఉన్న ఆ వ్యక్తికి జుట్టు కత్తిరించి,స్నానం చేయించి,కొత్త బట్టలు తొడిగించి అతన్ని చౌటుప్పల్ లోని అమ్మానాన్న అనాథ ఆశ్రమానికి పంపించారు.గత కొన్ని నెలలుగా మతిస్థిమితం లేని వ్యక్తి (వరిబీజంతో బాధపడుతున్న) ఎటు కదల్లేని పరిస్థితిలో ఉండి చెట్టు కింద నివసిస్తూ ఉన్నాడు.సూర్యాపేట నుండి కోదాడ వైపు వెళ్లే వాహనదారులు అతని పరిస్థితి చూసి ఆహారం అందించేవారు.అతన్ని ఆశ్రమానికి తీసుకెళ్లడానికి సహకారం అందించిన చివ్వెంల పి.ఎస్ హెడ్ కానిస్టేబుల్ కె.సుధీర్,కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు,దురాజ్ పల్లి ఆటోయూనియన్ సభ్యులు అధ్యక్షుడు షేక్.నాగుల్ పాష,తన్నీరు వెంకట్ ,నల్లబోతుల బాలరాజు, షేక్.షబ్బీర్,షేక్ ఫిరోజ్ ,ఎస్ కె.నజీర్,వినోద్ లను అభినందించారు.

## బైక్ బోల్తా పడి వ్యక్తి మృతి

**కోదాడ టౌన్, జనవరి 18 (ప్రజా జ్యోతి):**



బైక్ బోల్తా పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన కోదాడ పట్టణ పరిధిలోని 65 నెంబర్ జాతీయ రహదారిపై శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట గ్రామానికి చెందిన రావి రోహిని ప్రసాద్ (35) హైదరాబాదులోని ఓ బట్టల దుకాణంలో గుమస్తాగా పనిచేస్తున్నాడు. సంక్రాంతి పండుగ నిమిత్తం తన స్వగ్రామానికి వచ్చి. తిరిగి తన ద్విచక్ర వాహనంపై హైదరాబాదు వెళుతున్న క్రమంలో మార్గమధ్యంలో కోదాడ 65 నెంబర్ జాతీయ రహదారిపై న్యూ విజన్ స్కూల్ వద్ద ద్విచక్రవాహం అదుపుతప్పి బోల్తాపడి రోహిణి ప్రసాద్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని సోదరుడు రజిని ప్రసాదు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఎస్ఐ రంజిత్ రెడ్డి తెలిపారు.

## రాఘవపురంలో గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

### చికిత్స శిబిరానికి హాజరైన రైతులు అధికారులు



**ఆలేరు, జనవరి 18 (ప్రజాజ్యోతి ):**

జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శనివారం ఆలేరు మండలం రాఘవపురం గ్రామంలో గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు.ఇందులో భాగంగా 75పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్స చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ప్రశాంత్,సహాయ సంచారకులు డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ చంద్రారెడ్డి, డాక్టర్ నవీన్ రెడ్డి, డాక్టర్ చైతన్య, సూపర్వైజర్ భాను, శ్రీనివాస్, గోపాల మిత్రులు కృష్ణ, శ్రీకాంత్, సుధాకర్, కుమార స్వామి, చైర్మన్లు శీలం వెంకట నరసింహారెడ్డి, మల్లేష్, మహేష్, రైతులు బీరయ్య, నరేష్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నందమూరి తారక రామారావు వర్ధంతి



**చిట్యాల జనవరి 18 ప్రజా జ్యోతి**

టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు సినీ నటుడు నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా శనివారం ఉరుమడ్ల గ్రామంలో ఎన్టీఆర్ అభిమాన సంఘం నాయకులు ఉయ్యాల నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల మేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో దోటి బిక్షం వేముల బిక్షం కొత్త లింగస్వామి తాడికొండ సత్తయ్య ఉయ్యాల రాజు సాగర్ల గంగరాజు ఉయ్యాల లింగస్వామి సుంకరి నరసింహ మైల బిక్షం గుండె బోయినా మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై పోరాటమే సిపిఎం ధ్యేయం:సిపిఎం పార్టీ మండల కార్యవర్గ సభ్యులు జూకంటి పౌల్




**ఆలేరు, జనవరి18(ప్రజాజ్యోతి ):**

ఆలేరు మండలంలోని గుండ్లగూడెం గ్రామశాఖ సమావేశాన్ని పార్టీ అధ్యక్షురాలు గ్యార అండాలు అధ్యక్షత సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యవర్గ సభ్యులు జూకంటి పౌల్ పాల్గొని మాట్లాడుతూ గ్రామంలోని పార్టీ సభ్యత్వాని పెంచాలని, జనవరి మాసంలో ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని,కొత్తగా ప్రజాసంఘాలు నిర్మించాలని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే పథకాలన్నీ అర్హులైన వారికి అందరికీ ఇవ్వాలని, ప్రతి ఇంటికి సందర్శించి గ్రామంలోని నిరుపేదలకు ఇల్లు రేషన్ కార్డు సౌకర్యాలు కల్పించాలన్నారు.నిరుపేదలకు నిర్మాణం చేపట్టి గవర్నమెంట్ ఏదైతే ఇస్తుందో వెంటనే గ్రామంలో నిరుపేద వారికి ఇండ్లు నిర్మించాలని,రేషన్ కార్డులు ఇవ్వాలని పాత పెట్టుకున్న వారికి పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలన ఆయన డిమాండ్ చేశారు. లేని యెడల పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి మిట్ట శంకరయ్య, మేకల బాలరాజు శాఖ సహాయ కార్యదర్శి చెక్కిళ్ల ఉపేంద్ర, రమణమ్మ, కోల సదానందం, బింగి చంద్రయ్య,గుగులోతు రమేష్, ఎండి సర్వర్ తదితరులు పాల్గొన్నారు..

# అర్హులందరికి రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు

### గ్రామ సభలలో దరఖాస్తుల స్వీకరణ

### రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ

### జిల్లా కలెక్టర్లతో మంత్రులు పొంగులేటి, తుమ్మల, ఉత్తమ్ వీడియో కాన్ఫరెన్స్




**సూర్యా పేట కలెక్టరేట్,జనవరి 18(ప్రజాజ్యోతి ):**

అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డ్ లు జారీ చేస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది.రేషన్ కార్డుల జారీ ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతరం ప్రక్రియాని చివరి లబ్ధిదారుల వరకు అందిస్తామని ప్రకటించారు. ఇందులో ఎవరు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు అని అన్నారు.జనవరి 21 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించే గ్రామ సభలలో వచ్చిన దరఖాస్తులను స్వీకరించడంతో పాటు ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించాలని కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారిచేసింది.ప్రస్తుతం ప్రచారంలో ఉన్న రేషన్ కార్డ్ ల లబ్దిదారుల జాబిత కులగణన (సామిజిక) సర్వే ఆదారంగా తయారు చేసిందని ఇది తుది జాబితా కాదని పేర్కొంది.ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు,రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,గ్రామ సభల నిర్వహణ,తదితర అంశాలపై శనివారం నాడు డా.బి.ఆర్.అంబేద్కర్ సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు,రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి,రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రు లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభు త్వం ఈ నెల 26వ తేదీ నుంచి ప్రతిష్టాత్మకంగా నాలుగు సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టబోతుంది.రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్ల కోసం ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలలో దరఖాస్తులను స్వీకరించాలని కలెక్టర్లను ఆదేశించారు.ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా కూడా కొత్త రేషన్ కార్డులకు లేదా కొత్త సభ్యుల చేర్పులకై దరఖాస్తులు కూడా స్వీకరించాలని స్పష్టం చేశారు. ఇప్పటికే, గతంలో జరిగిన ప్రజాపాలన సదస్సులలో స్వీకరించిన దరఖాస్తుల జాబితాలో అర్హులైన వారిని గుర్తించే ప్రక్రియ పురోగతిలో ఉందని తెలిపారు.జనవరి 26 ప్రారంభించే నాలుగు పథకాలపై 21వ తేదీ నుండి ప్రారంభమయ్యే గ్రామసభల్లో ప్రజా అభిప్రాయలు / ఫీడ్ బ్యాక్ లను తీసుకోవడంతో పాటు ఈ గ్రామ సభలు,ప్రజా పాలన సేవా కేంద్రాలలో కొత్తగా తీసుకున్న దరఖాస్తులు,ఎం డి ఓ కార్యాలయంలో ఇప్పటికే ఉన్న దరఖాస్తులను తగు రితీలో పరిశీలించిన తర్వాత మాత్రమే అర్హులైన లబ్ధిదారుల తుది జాబితాను ప్రకటించడం జరుగుతుందని మంత్రులు స్పష్టం చేశారు.అర్హులైన తుది జాబితాలను ప్రకటించడానికి ప్రభుత్వం తదుపరి ఉత్తర్వులు జారీచేయడం జరుగుతుందని తెలియ చేశారు.ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఇంటి స్థలం ఉన్న వారి జాబిత ఇంటి స్థలం లేని వారి రెండు జాబితాలను గ్రామ సభలలో ప్రదర్శించాలని,అలాగే కొత్తగా గ్రామ సభలలో వచ్చే దరఖాస్తులను కూడా పరిశీలించాలని సూచించారు.రాష్ట్రంలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ రేషన్ కార్డులను ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు.రేషన్ కార్డుల మంజూరికి గాను దరఖాస్తులను స్వీకరించే ప్రక్రియ నిరంతరం కొన సాగుతుందని వారు స్పష్టం చేశారు.వ్యవసాయ యోగ్యమైన ప్రతీ భూమికి రైతు భరోసా కల్పించడం జరుగుతుందని అన్నారు. గతంలో వివిధ ప్రాజెక్టులకు,రహదారులకు,ఇతర ప్రభుత్వ అవసరాలకు ప్రభుత్వం సేకరించిన భూముల వివరాలు తహసీల్దార్ల వద్ద ఉన్నాయని తెలిపారు.వ్యవసాయ అధికారులు, రెవిన్యూ అధికారులు సంయుక్తంగా రైతు భరోసా లబ్దిదారులను గుర్తించాలన్నారు.ఉపాధి హామీ పథకంలో కనీసం ఇరవై రోజుల పాటు కూలి పనికి వెళ్లిన వారికే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింప చేయడం జరుగుతుందని తెలిపారు.ప్రతీ కుటుంబంలో మహిళల బ్యాంకు కాతాలకే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మొత్తాన్ని బదిలీ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు.ఇటీవల రాష్ట్రంలో 156 గ్రామాలను మున్సిపాలిటీలలో కలపడం జరిగిందని,ఈ గ్రామాల్లో 2023 –24 లో జరిగిన ఉపాధి హామీ పనుల జాబితాను పరిగణనలో తీసుకోవడం జరుగుతుందని వారు స్పష్టం చేశారు.

**గ్రామ సభలకు విస్తృత ఏర్పాట్లు చేయండి**

సి.ఎస్. శాంతి కుమారి జనవరి 21 వ తేదీ నుండి 24వ తేదీ వరకు నిర్వహించే గ్రామ సభలకు విస్తృత ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్లను సి.ఎస్ శాంతి కుమారి ఆదేశించారు.గతం లో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభల మాదిరిగానే 21 నుండి జరిగే గ్రామ సభలకు కూడా చేపట్టాలని అన్నారు .ప్రతి రోజు ఒక గ్రామ పంచాయితీ లో మాత్రమే గ్రామ సభ నిర్వహించాలని,ఈ గ్రామ సభలకు హాజరయ్యే ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలను కల్పించాలని కోరారు. ప్రభుత్వం అత్యం త ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించాల న్నారు. స మ స్యాత్మ క ప్రాంతాలలో ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని స్పష్టం చేశారు.ఈ విసి లో జిల్లా కలెక్టర్ తెజస్ నంద్ లాల్ పవార్,అదనపు కలెక్టర్ పి.రాంబాబు,డి ఆర్ డి ఓ వివి అప్పారావు, ఆదికారులు పాల్గొన్నారు.

## పాలక వీడుకి మంత్రి ఉత్తమ్ పర్యటన



**పాలక వీడు, జనవరి 18(ప్రజాజ్యోతి ):**

నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హుజూర్ నగర్ నియోజకవర్గం పాలకవీడు మండలం లోని పలు కార్యక్రమాలకు ఆదివారం రోజున హాజరు అవుతున్నారు.ఉదయం 09.30నుండి 10.30వరకు రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేని తో కలిసి జాన్ పహాడ్ దర్గాలో ఉర్సు ఏర్పాట్ల పర్యవేక్షణ, 10.30నుండి 11.30వరకు జాన్ పహాడ్ ఎత్తిపోతల పథకం పనుల సమీక్ష హుజూర్ నగర్ నియోజకవర్గ లోని అన్ని ఎత్తిపోతల పథకాల పనుల సమీక్ష. 11.30 నుండి మధ్యాహ్నం 12.30వరకు చెరువు తండా లో కార్యక్రమానికి హాజరు కానున్నారు.ఆదివారం ఉదయం 9 గంలకు జాన పహాడ్ దర్గా దగ్గరకు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, ప్రస్తుత మాజీ ప్రజా ప్రతినిధులు వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎన్.వి.సుబ్బారావు,మాజీ ఎంపీపీ భూక్యా గోపాల్ నాయక్, జిల్లా నాయకులు మాలోతు మోతిలాల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బెల్లంకొండ నరసింహారావు తెలిపారు.

## ఆలేరు లో మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతి

### ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు




**ఆలేరు, జనవరి 18(ప్రజాజ్యోతి ):**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి, పద్మశ్రీ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి పురస్కరించుకొని శనివారం ఆలేరు పట్టణంలోని రైల్వే గేట్ సమీపంలో ఎన్టీఆర్ చిత్రపటానికి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వర్ధంతి పురస్కరించుకొని పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మల్ రెడ్డి సాంబి రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు రాచర్ల నర్సింలు, టిఎన్ఎస్ఎఫ్ కార్యనిర్వాహక కార్యదర్శి భోగ సంతోష్, జిల్లా నాయకులు వాసాల బిక్షపతి ఇతరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ మీసాల కాశయ్యకు ఘన నివాళులు




**పాలక వీడు, జనవరి 18(ప్రజా జ్యోతి ):**

పాలకవీడు మండల కేంద్రంలో పాలకవీడు మాజీ సర్పంచ్ సిపిఎం పార్టీ నాయకులు మీసాల కాశయ్య దశదినకర్మ లో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల నాయకులు పిఎసిఎస్ వైస్ చైర్మన్ పగడాల మట్టేష్ మాతంగి ఏసు రత్నం గుర్రం ధనమూర్తి ఎర్రడ్ల మల్లారెడ్డి దిద్దకుంట పురుషోత్తం రెడ్డి వెంకటేశ్వర్లు దొంగల వెంకటయ్య ఆర్లపూడి వీరభద్రం నన్నే పొంగ రమేష్ తదితరులు నివాళులర్పించారు.

# రైతులకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

*నల్గొండ, జనవరి 18 (ప్రజాజ్యోతి)*

రైతులకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అన్నారు. శనివారం కట్టంగూరు మండలంలోని ఐటిపాముల శివారులో లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులను ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఎనిమిది నెలల్లో ఈ ప్రాజెక్టు పనులను పూర్తి చేసి ఎనిమిది వేల ఎకరాలకు సాగునీరు అందిస్తామని ఆయన తెలిపారు. ప్రాజెక్టు వద్ద నెలకొన్న రెండు ఎకరాల భూ సమస్యను పరిష్కరించి త్వరలో నీటి పారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ గంగం శ్రీనివాసరెడ్డి, డిఈఈ మారం శ్రీనివాస్ రెడ్డి, ఎఈఈ రాజశేఖర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సుంకరబోయిన నరసింహ, కట్టంగూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పెద్ద సుక్కయ్య, రెడ్డిపల్లి సాగర్, వల్లపు శ్రీనివాస్ రెడ్డి, నంద్యాల వెంకట రెడ్డి, ఎడ్ల పెద్ద రాములు, తదితరులు పాల్గొన్నారు.




# ప్రశాంతంగా ముగిసిన ప్రజాభిప్రాయ సేకరణ

*పాలకవీడు, జనవరి 18(ప్రజా జ్యోతి ):*

సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం శూన్య పహాడ్ గ్రామపంచాయతీ పరిధిలోని పెన్నా సిమెంట్ ఫ్యాక్టరీ ని ఆదానీ సంస్థ కొనుగోలు చేయగా దాని యొక్క మైనింగ్ విస్తీర్ణం పెంచుటకు గాను ది 18/1/2025 శనివారం రోజున పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించడం జరిగినది. సున్నపురాయి ఉత్పాదన పెంపు కోసం ప్రతిపాదన తవ్వకం పెరుగుదల మొత్తం సాలీన 1.864ఎం టి పి ఎ నుండి2.263ఎం టి పి ఎ వరకు( సున్నపురాయి1.8ఎం టి పి ఎ, మినరల్స్ సబ్ గ్రేడ్ 0.433ఎం టి పి ఎ, మధ్యంతర నల్ల మన్ను 0.018ఎం టి పి ఎ, ఉపరితల మన్ను 0.012ఎం టి పి ఎ )వరకు పెంపు కోసం ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించడం జరిగింది. ఈ యొక్క ప్రజాభిప్రాయ సేకరణకు శూన్యం పహాడ్, గణేష్ పహాడ్, దర్గా, మహంకాళి గూడెం, రావి పహాడ్ ల గ్రామాలలోని ప్రజలు, నాయకులు, పర్యావరణ ప్రేమికులు, స్వచ్ఛంద సంస్థల వారు రావడం జరిగినది. ఈ యొక్క ప్రజాభిప్రాయ సేకరణలో పలువురు మైనింగ్ విస్తీర్ణానికి తమ మద్దతు తెలుపుతూనే స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, పరిసర గ్రామాలకు సహాయసహకారాలు అందించాలని సూచించడం జరిగినది. పర్యావరణాన్ని పరిరక్షిస్తూనే సంస్థ ఉత్పాదన కొనసాగించాలని సలహాలు సూచనలు ఇవ్వడం జరిగినది. బాదే జానయ్య అనే ప్రజా గాయకుడు, పర్యావరణ ప్రేమికుడు ఈ యొక్క



మైనింగ్ విస్తీర్ణాన్ని పూర్తిగా వ్యతిరేకించడం జరిగింది మీ యొక్క ప్రజాభిప్రాయ సేకరణ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం మూడు గంటల వరకు నిర్వహించగా పలువురు వ్యక్తులు తమ తమ అభిప్రాయాలను తెలపడం జరిగింది. అదాని సంస్థ జి ఎం మాట్లాడుతూ.. పర్యావరణం పరిరక్షిస్తూనే, సోషల్ వెల్ఫేర్ కార్యక్రమాలు చేస్తామని, ఉద్యోగ కల్పనలో లోకల్ వారికీ ప్రముఖ్యత ఇస్తామని మాట ఇవ్వటం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి మిర్యాలగూడ శాసనసభ్యులు బి ఎల్ ఆర్, సూర్యాపేట డిప్యూటీ కలెక్టర్, సూర్యాపేట జిల్లా మైనింగ్ అధికారి, చుట్టుపక్క గ్రామాల ప్రజలు, నాయకులు ఎన్జీవోలు, 300 మంది పోలీసులు, ఎలక్ట్రానిక్ అంటే ప్రింట్ మీడియా వారు రావడం జరిగింది. ఎలాంటి అవాంచనీయ ఘటనలు లేకుండా ప్రశాంతంగా ముగిసిన ప్రజాభిప్రాయ సేకరణ.

# సోమవారం ప్రజావాణిని రద్దు

### జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవార్



*సూర్యా పేట కలెక్టరేట్, జనవరి 18(ప్రజాజ్యోతి ):*

ప్రతి సోమవారం ప్రజా సమస్యలపై కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం సోమవారం (20-1-2025) రద్దు చేయడం జరిగిందని తెలిపారు. అధికారులందరూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు వంటి సంక్షేమ పథకాలు అమలుకు అధికారులు సర్వే కార్యక్రమాలలో ఉన్నందున సోమవారం నిర్వహించే ప్రజావాణిని రద్దు చేసినట్లు కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# పెద్దగట్టు అభివృద్ధికి కృషి చేయాలి

*సూర్యా పేట కలెక్టరేట్, జనవరి 18 (ప్రజాజ్యోతి )*



నూతనంగా ఎన్నికైన శ్రీ శ్రీ లింగమంతుల స్వామి పెద్దగట్టు పాలకవర్గం సభ్యులు, చైర్మన్ పోలబోయిన నరసయ్య ఆధ్వర్యంలో శనివారం జిల్లా కలెక్టర్ ను ఆయన చాంబర్ మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణలోనే రెండో అతిపెద్ద జాతరగా పేరుందిన శ్రీ శ్రీ లింగ మంతుల స్వామి పెద్దగట్టు జాతర అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ఈ సందర్భంగా తెలియజేశారు.

# కుళ్ళిపోయిన స్థితి లో మృత దేహం లభ్యం



*భువనగిరి, రూరల్ జనవరి 18 క్రైమ్( ప్రజాజ్యోతి )*

భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో రాయ్ గిర్ రైల్వే స్టేషన్ ఫ్లై, ఓవర్ బ్రిడ్జి కింద దాదాపు 45, నుండి 50 సంవత్సరాల వయస్సు గల ఒక గుర్తు తెలియని మృతదేహం కనిపించింది. దుర్వాసన వస్తుండటం తో గమనించిన స్థానికులు రూరల్ పోలీసులకు సమాచారం ఇవ్వగా వెంటనే స్పందించి, చనిపోయిన ప్రదేశానికి వెళ్ళి పరిశీలించి దాదాపు 5రోజుల క్రితం చనిపోయి ఉండొచ్చని తెలిపారు. మృతదేహాన్ని భువనగిరి, ఏరియా ఆసుపత్రి లోని మార్చురీకి తరలించామని రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సబ్ ఇన్స్పెక్టర్ లు తెలిపారు. అలాగే తప్పిపోయిన వ్యక్తుల గురించి ఎవరికైనా ఏదైనా, సమాచారం ఉంటే, వారు భువనగిరి రూరల్ పోలీసులను సంప్రదించగలరని కోరారు.

# సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

### :– ఆర్డీవో సూర్యనారాయణ



*మునగాల జనవరి 18 ప్రజా జ్యోతి ):–*

మునగాల మండలంలోని నారాయణ గూడెం నరసింహులు గూడెం బరాకతి గూడెం కృష్ణానగర్ నేలమర్రి గ్రామాలలో సాగుకు యోగ్యం కానీ భూముల సర్వే నిర్వహిస్తున్న విధానాన్ని కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ పరిశీలించి, సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి వలిగొండ ఆంజనేయులు, మండల వ్యవసాయ అధికారి బుంగ రాజు, వ్యవసాయ విస్తరణ అధికారులు, రెవెన్యూ శాఖ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శిలు, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.